
మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 27 - మార్చి - 2026 : పేజీలు 8

# నోయిడాలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ







మిగతా 7లో

## సాయి సేవలో...

# ఏకచక్ర ఆధిపత్యం..!



సాయిబాబా దేవాలయం ఫైల్ ఫోటో

- భక్తుల సమర్పణ ముడుపులపై లెక్కచారం లేదటా?
- అటకెక్కిన ఆ సేవా సంఘం సేవలు
- అవినీతి వివాదరహిత ఆరోపణల్లో ఆదిమూర్తి నగర్ దేవాలయం
- అధ్యక్ష ఆస్తులపై విచారణ జరిగితే అంతే సంగతి
- పనితీరు ప్రశ్నిస్తే సంఘంలో సభ్యునికి స్థానం దూరమా?

**అనంతపురం, మార్చి 26 మనం న్యూస్ :**
పరమాత్ముడు ఆ సాయి అందరివాడు. భక్తులు ఎన్ని తప్పులు చేసిన సాధువుగానే మన్నిస్తాడు. స్వామి పేరు చెప్పి జనాన్ని మోసం చేస్తున్న పాపం పోనీలే మారుతారులే అనే ఆలోచన ఆయనది. ఆ సాయి కళ్ళముందురే అక్రమంగా ఆస్తులు కూడబెడుతున్న పోయేటప్పుడు ఏమి తీసుకొని పోరుగా అని మన్నించే మనస్తత్వం సాయిది. ఆ స్వామి మంచితనమే ప్రస్తుతం కొందరికి వరంగా మారుతుందట. అదే వెంకటేశ్వర స్వామి అయితే లాగి ఒకటి కొడితే అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు కోలుకోలేరనీ కొందరు భక్తులు అంటున్నారు. సాయిబాబా కనుకే ఏమి చేసిన ఏమీ చేయడులే అనే భావనతో

మిగతా 2లో




వేసవి సమయంలోను ప్రజల దాహార్తిని తీర్చడానికి నోచుకోక మూలకు చేరిన సేవా సంఘం తాగునీటి వాటర్ ట్యాంక్ పరిస్థితి ఇది

# కుష్యా కోటరీ నిర్లక్ష్యం


*అనంతపురం జిల్లాలో ఒక బీసీ హాస్టల్ వార్డెన్ హాస్టల్లోకి ఎవరు వెళ్లినా... పిల్లలను పిలిచి గుడ్డిస్తున్నాను కదా ? చిక్కి ఇస్తున్నాను కదా? టిఫిన్ పెడుతున్నాను కదా? అని విద్యార్థులతో ఎస్ సార్.. ఎస్ సార్.. అనిపించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా సుదీర్ఘకాలం నుంచి అలవాటైపోయింది. తాడపత్రి ప్రాంతం (ఏబిసిడబ్ల్యూఓ) అసిస్టెంట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్లక్ష్యంతో ఆ ఏరియాలోని హాస్టల్లన్నింటిలోనూ సమస్యలు తిష్ట వేసిన పట్టించుకునేవారు కరువయ్యారు.*

**అనంతపురం మార్చి 26 మనం న్యూస్ :**
తాడిపత్రి ఏ.బి.సి.డబ్ల్యూ.ఓ (అసిస్టెంట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో వార్డెన్లు ఆడిందాట, పాడింది పాటగా తయారైంది. విద్యార్థులు సమస్యలతో "సహజీవనం" చేయడం అలవాటు చేసుకున్నారు. హాస్టల్లో మౌలిక సదుపాయాలు లోపించాయి. విద్యార్థుల హాజరుకు మాత్రం ఎఫ్ఆర్ఎస్ వర్తించిన, భోజనంలో నాణ్యత లోపించిందని విద్యార్థులు బాధ పడుతున్నారు. హాస్టల్లోకనీససదుపాయాలు లేక విద్యార్థులు సమస్యలతో "సహజీవనం" చేస్తున్నారు. జిల్లా స్థాయి ఉన్న తాధికారుల సైతం పట్టించుకోకపోవడంతో




మిగతా 2లో

- తాడిపత్రి అసిస్టెంట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏ.బి.సి డబ్ల్యూ.ఓ) ఏరియా హాస్టల్లలో సమస్యల తీష్ట
- బీసీ వెల్ఫేర్ హాస్టల్లపై కొరవడిన పర్యవేక్షణ
- సమస్యలకు అలవాటు పడిన విద్యార్థులు



# మీ రుణం తీర్చుకోలేనిది

- సీఎం చంద్రబాబుతో మంత్రి సవిత
- చంద్రబాబును విప్ కాల్వ,ఎమ్మెల్యే అమిలినేనితో కలిసిన మంత్రి
- ఆర్డీటీ రెన్యూవల్ పునరుద్ధరించినందుకు ధన్యవాదాలు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదలకు ఎంతో మేలు

మిగతా 2లో

**పెనుకొండ మార్చి 26 మనం న్యూస్ :**
ఉమ్మడి అనంతపురం వాసుల వరప్రదాయిని రూరల్ డవలప్ మెంట్ ట్రస్టు ( ఆర్డిటి )విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఏ)ను పునరుద్ధరించడానికి మీరు చేసిన కృషి మరువలేనది... మీ రుణం తీర్చలేనిదని... ఎందరో పేదలకు మేలు చేసిన వారయ్యారని ఆ ప్రాంతవాసుల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం అని




బాలకృష్ణకు
అంబికా లక్ష్మీనారాయణ
శుభాకాంక్షలు



మిగతా 7లో



# పెద్దపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమీ వేడుకలు



**తనకళ్ళు, మార్చి 26 మనం న్యూస్:** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో కులమతాలకు అతీతంగా అదే గ్రామానికి చెందిన ఒక ముస్లిం నేత గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీరామనవమి పండగ వస్తే ముస్లిం నేత అయిన ముక్తియార్ బాషా తన సొంత ఖర్చుతో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించే వారిని కానీ ఈ ఏడాది అయోధ్య రామ మందిరాన్ని ఎలాగైతే అక్కడ నిర్మించారు అదే నమూనాతో అత్యంత భారీ ఖర్చుతో రాష్ట్రంలోని ఎక్కడా లేనివిధంగా అయోధ్య రామ మందిర సెట్ రూపంలో గ్రామంలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుధూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తాదులకు మూడు పూటల భోజన సౌకర్యం సైతం ఏర్పాటు చేసినారని, ఇతర ప్రాంతాలు అయినటువంటి గ్రామానికి దగ్గర్లో ఉన్న చాక్వెల్ నుంచి, మరియు హైవే పక్కన ఉన్న కుక్కంటి క్రాస్ నుంచి, మరియు ఆమడగూరు ప్రాంతం నుంచి భక్తులకు వచ్చే విధంగా ఉచత బస్సు సౌకర్యం సైతం ఏర్పాటు చేశారని, ముఖ్యంగా గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అత్యంత వైభవంగా సుమారు తొమ్మిది రోజులు పాటు శ్రీరామ నవమి వేడుకలు డాక్టర్ ముక్తియార్ భాష ఆధ్వర్యంలో జరిపించుచున్నారని ప్రజలందరూ పెద్దపల్లి గ్రామానికి విచ్చేసి శ్రీరామున్ని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా తొమ్మిది రోజులు పాటు ప్రత్యేకమైనటువంటి వసతి సౌకర్యాల సైతం ఏర్పాటు చేశారని, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతిరోజు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతాయని, అదేవిధంగా ప్రత్యేకంగా స్వామివారికి పూజ చేయడానికి వేద పండితులైన కాశీ నుంచి, శృంగేరి



- ○ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న ముస్లిం వ్యక్తి
- ○ తనకల్లు మండలం పెద్దపల్లిలో భారీ ఏర్పాట్లు
- ○ నేటి నుంచి తొమ్మిది రోజులు పాటు శ్రీరామనవమి వేడుకల ఉత్సవాలు
- ○ శ్రీ సత్య సాయి,అన్నమయ్య జిల్లాల తో పాటు కర్ణాటక నుండి భారీగా తరలిరానున్న భక్తులు
- ○ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉచిత బస్సు సౌకర్యం
- ○ ముక్తియర్ భాషను అభినందిస్తున్న గ్రామస్తులు

నుంచి వచ్చి స్వామివారికి నిత్య అభిషేకాలు చేస్తున్నారని, గ్రామంలో ఒక ముస్లిం వ్యక్తి అయినా గత యనిమిది సంవత్సరాల నుంచి శ్రీరామనవమి వేడుకలను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నాడు అని ప్రతి ఒక్క మేధావులు, తెలుగు ప్రజలు ముస్లిం ప్రజలు, అందరూ ఐక్యమత్యం చాటుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. భారీ సెట్టింగ్ రూపంలో అయోధ్యలోని శ్రీరాముని నమూనా ఆలయం అచ్చుగుద్దినట్లు నిర్మించారని చూడటానికి రెండు కళ్ళు చాలవని గ్రామస్తులు ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమా



లను దగ్గరుండి ఏర్పాట్లలో నిమగ్నమై దిగ్విజయంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు, అదేవిధంగా ఎంతో సంతోషంగా ఉందని, డాక్టర్ ముక్తియర్ భాషకు గ్రామస్తులు మందరం ఎంతో రుణపడి ఉంటామని ఆయనకు ఎల్లవేళలా శ్రీరాముడు ఆయుర్ ఆరోగ్యాలు కల్పించాలని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు.



# కుష్బూ కోటరీ నిర్లక్ష్యం

విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని చోట్ల వార్డెన్లు ఎఫ్.ఆర్.ఎస్ వేయడానికి మాత్రమే వచ్చి తిరిగి హాస్టల్ల వైపు కన్నెత్తి చూడడం లేదు అనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇక్కడ మిగతా వ్యవహారాలన్నీ వంట మనుషులకు, హెడ్కుకు అప్పగించి వార్డెన్లు ఎఫ్.ఆర్.ఎస్ తీసుకుని వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హాస్టల్ అనగానే గుర్తుకొచ్చే నీళ్ల పప్పు, నాణ్యత లేని భోజనం ఇప్పటికీ విద్యార్థులు తినాల్సి వస్తోంది. తాడిపత్రి అసిస్టెంట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏరియాలో కొన్ని చోట్ల వార్డెన్లు ఎఫ్.ఆర్.ఎస్ వేయడానికి మాత్రమే వచ్చి తిరిగి హాస్టల్ల వైపు కన్నెత్తి చూడడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడ మిగతా వ్యవహారాలన్నీ వంట మనుషులకు, హెడ్కుకు అప్పగించి వార్డెన్లు ఎఫ్ ఆర్ ఎస్ తీసుకుని వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు సమగ్ర విచారణ, ఆకస్మిక తనిఖీలు చేసి పరిస్థితిని చక్క పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ముఖ్యంగా తాడిపత్రి ఏ.బి.సి డబ్ల్యూ.ఓ. ఏరియాలోని హాస్టల్లలో విపరీతమైన సమస్యలతో విద్యార్థులు బాధపడుతున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు తెలిపిన మరికొన్ని వివరాల మేరకు తాడిపత్రి ఏరియా ఏ.బి.సి.డబ్ల్యూ.ఓ పరిధిలో ఉన్న హాస్టల్లో లో నెలకొన్న సమస్యలను పాఠకులకు సవివరంగా అందించే ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా బిల్లులపై తాడిపత్రి ఏరియా ఏ.బి.సి.డబ్ల్యూ.ఓపై వస్తున్న ఆరోపణలను కూడా పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం.

# సాయి సేవలో... ఏకచక్ర ఆధిపత్యం..!



దేవాలయం ఎదురుగా తానే ఎప్పటికీ అధ్యక్షుడు అన్నట్లుగా పబ్లిసిటీ ఇలా

కొందరు సేవ ముసుగులో మోసాలకు పాల్పడుతున్నారని అత్యంత విశ్వసనీయ భక్తుల సమాచారం మేరకు..

వివాదా అవినీతి ఆరోపణల్లో ఆదిమూర్తి నగర్ దేవాలయం... అది పక్కా ప్రభుత్వ భూమి. అప్పట్లో ఓ ప్రజా ప్రతినిధి సహకారంతో ఆ భూమిలో దేవాలయం ఏర్పాటు చేశారు. ఏర్పాటు సమయంలో పలు నియమ నిబంధనలతో ప్రజలకు సేవ చేయాలనే ఆ ఉద్దేశం అనిర్వచనీయం. అప్పట్లో అందరి మన్ననలు పొందిన ఆ అధ్యక్షుడు. కాలక్రమేనా సేవను పక్కనపెట్టి స్వార్థం గురించి ఆలోచించడం మొదలు పెట్టాడని తెలిసింది. ఈ దేవాలయ నిర్వహణ విషయంలో ఎవరైనాసంఘం సభ్యులు ఇది తప్పు అని ప్రశ్నిస్తే మాత్రం వారిని నిర్ధాక్షణంగా అందునుండి తొలగిస్తాడని తెలిసింది. అది కూడా అప్పటినుండి ఇప్పటివరకు కూడా శాశ్వత అధ్యక్షునిగా ఇతనే కొనసాగేలా ఓ తీర్మానం కూడా చేసుకున్నాడని సమాచారం. అదే ప్రస్తుతం ఆయనకు వరంగా ఏది చేసినా ఆయనే దైవంగా అందరూ భావించేలా ముందుకు సాగుతున్నారట స్వామి సేవ పేరుతో ఆ అధ్యక్షుడు. భారీ మొత్తంలో భక్తుల సమర్పించిన కానుకలను సైతం పక్కదారి పడుతున్నాయన్న బహిరంగ ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సొంతంగా లోలోపల ఆడిటింగ్ చేయించుకున్న, హుండీ లెక్కింపు సమయాల్లోనూ ఏనాడు కూడా సమాచారం బయటకు పొక్కకుండా( మీడియాకు కూడా తెలియకుండా) గోప్యంగా ఉంచడం పైనే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేవాలయకమిటీలోఅప్పటోఉన్నవారు ఇప్పుడు సభ్యులుగా చాలా అరుదని,అదికూడాఅప్పటినుండి ఇప్పటి వరకు కూడా శాశ్వత అధ్యక్షునిగా ఇతనే కొనసాగేలా ఓ తీర్మానం కూడా చేసుకున్నాడని సమాచారం. ఈ నేపథ్యంలోనే అధ్యక్షుడుఅనంత నగరంలోనిపలు దేవాలయాలకు తానే గౌరవాధ్యక్షులు అని చెప్పుకుంటూ సేవ పేరుతో ఇతను రూ, కోట్లు సంపాదించాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరింత విశ్వసనీయ సమాచారంతో సాయి సేవ ముసుగులో జరుగుతున్న దోపిడిని మనం మరో కథనంలో వివరించే ప్రయత్నం చేద్దాము.



భక్తుల దానపు సొమ్ము రూ, కోట్లలో ఉన్న పగిలిన టైర్‌కు గాలి నింపుకోలేని పరిస్థితి

# ఏప్రిల్ 1వ తేదీ నుండి ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో బంద్..



**ధర్మవరం అర్బన్ మార్చ్ 26 మనంన్యూస్ :** ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రైవేట్ హాస్పిటల్స్ యందు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బందు చేస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ప్రభుత్వాలు మారిన, మా సమస్యలు పరిష్కారం కాకపోవడం నిజంగా చాలా బాధాకరమన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య చికిత్సలను ప్రభుత్వ అనుమతితో చేస్తున్నామని వారు తెలిపారు. అటువంటి ఎన్టీఆర్ వైద్య సేవకు అన్ని రకాలుగా రోగులకు తోడుగా ఉంటూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నా మని తెలిపారు. ప్రభుత్వం బకాయి ఉన్న దాదాపు 3 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, వైద్య సేవల ప్యాకేజీ రేటును పెంచాలని, అర్బన్ హెల్త్ సెంటర్ కొరకు సరైన రోడ్ మ్యాప్ ఇవ్వాలని, పారదర్శకతో కూడిన డబ్బు చెల్లింపు విధానమును వెంటనే అమలు చేయాలని తెలిపారు. కావున ప్రభుత్వం అధికారిక సమాచారాన్ని వెంటనే ప్రకటించాలని వారు తెలిపారు.

# మీ రుణం తీర్చుకోలేనిది

మొదటిపేజీ తరువాయి...

సీఎం చంద్రబాబుకు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. ఈ మేరకు గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 60 ఏళ్ల నుంచి ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందని తెలిపారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూములిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు, గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు. ఆర్డీటీ నిధుల సమీకరణలో కీలకమైన విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను కేంద్ర ప్రభుత్వం నిలిపేసిందన్నారు. ఈ సమస్య గురించి చెప్పగానే, తక్షణమే స్పందించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్డీటీ సేవలు మరోసారి ప్రారంభం కావడం వల్ల వేలాది మంది పేదలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఉమ్మడి అనంతపురం వాసులు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. పేదలకు మేలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని, ప్రజా సంక్షేమమే ప్రథమ ధ్యేయమని సీఎం చంద్రబాబు చెప్పినట్లు మంత్రి సవిత గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ఫెర్రర్ కుటుంబంతో పరిటాల కుటుంబం ఆత్మీయ కలయిక



- సంతోషం.. ఉద్వేగభరితమైన పలుకరింపులు
- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఇరువురిలో కనిపించిన ఆనందం
- సేవా యజ్ఞానికి అడ్డంకులు తొలగింపుపై ఫెర్రర్ కుటుంబం కృతజ్ఞతలు
- మీ సేవలు మరింత విస్తృతం కావాలని పరిటాల సునీత, శ్రీరామ్ ఆకాంక్ష

**రాప్తాడు,మార్చ్ 26,మనం న్యూస్:** సంతోషం..ఉద్వేగభరితమైన వాతావరణంలో ఆర్డీటీ వ్యవస్థాపకులైన ఫెర్రర్ కుటుంబంతో పరిటాల కుటుంబసభ్యుల ఆత్మీయ కలయిక సాగింది. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కు అనుమతులిచ్చిన నేపథ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఫెర్రర్ కుటుంబాన్ని కలిశారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లగా.. అన్నే ఫెర్రర్ తో పాటు విశాల ఫెర్రర్ వారిని ఆహ్వానించి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే సునీతను అన్నే ఫెర్రర్, విశాల ఫెర్రర్ ఆలింగనం చేసుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోవడంతో సేవా కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తుతాయన్న ఆందోళన అందరిలో నెలకొంది. దాదాపు ఐదున్నర దశాబ్ధాలుగా జిల్లాతో అవినాభావ సంబంధం కల్గిన అన్నేఫెర్రర్ కూడా ఈ విషయంలో ఆందోళన చెందారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తో పాటు జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులంతా ఢిల్లీ స్థాయిలో చేసిన కృషి ఫలితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ ఆనందాన్ని ఫెర్రర్ కుటుంబంతో పంచుకునేందుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ఫెర్రర్ కుటుంబాన్ని కలిశారు. గత ఏడాదిగా జరిగిన పరిణామాలన్నింటినీ వారు చర్చించుకున్నారు. ఈ సందర్భంలో అన్నేఫెర్రర్ కొంత ఉద్వేగానికి గురయ్యారు. ఈ జిల్లా తమ కుటుంబం లాంటిదని.. ఇక్కడ సేవా కార్యక్రమాలు ఎప్పటికీ నిరాటంకంగా కొనసాగించాలన్నది ఫాదర్ ఫెర్రర్ ఆశయమని అన్నారు. ఐదున్నర దశాబ్ధాలుగా సాగిన ప్రయాణం అలాగే గత ఏడాదిగా నెలకొన్న సంక్షోభాన్ని అన్నేఫెర్రర్ తో పాటు విశాల ఫెర్రర్.. సునీత, శ్రీరామ్ తో పంచుకున్నారు.జిల్లాలఅందరికృషితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందని వారు అన్నారు.పేరుపేరునామాకృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. అనంతరం వారు ఇరువురికి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ గత కొన్ని దశాబ్ధాలుగా అందిస్తున్న సేవాకార్యక్రమాలు వెలకట్టలేనివ న్నారు. వ్యక్తిగతంగా తమ నియోజకవర్గాల్లో ఎలాంటి సాయం కావాలన్నా అప్పట్లో ఫాదర్ ఫెర్రర్ ఆ తర్వాత మాంచో, విశాల ఫెర్రర్లు వెంటనే స్పందించే వారన్నారు. ఆ కుటుంబంతో మాకున్న అనుబంధం చాలా ప్రత్యేకమన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆలస్యమైన సమయంలో తమకు కూడా ఆందోళనఉండేదని..కానీముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రినారాలోకేష్‌చొరవతోఅది సాధ్యమైందన్నారు. ప్రధాని మోదీతో పాటు హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్‌లకుప్రత్యేకంగాధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సేవల్ని మరింత విస్తృతం చేసే దిశగా ఇక నుంచిఅడుగులుపడాలని వారు ఆకాంక్షించారు.



# జిల్లా కలెక్టర్ ను కలిసిన షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు

– గిరిజన తాండాల అభివృద్ధికి, వనరుల కోసం సుదీర్ఘ చర్చ



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి26 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు పి వెంకటప్ప. జిల్లాలో గిరిజన సమస్యలపై కలెక్టర్ తో చర్చించడం జరిగింది. గుత్తి సేవాఘడ్ చెర్లోపల్లి ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో పీడీగా బాధ్యతలు స్వీకరిస్తున్న చిన్ని కృష్ణ నాయక్ హిమాలయ పర్వతాలు , సౌత్ ఆఫ్రికా లోని కిలిమంజారో పర్వతాలు ఎక్కిన సందర్భంగా అతనికి ప్రభుత్వం నుంచి రావలసిన ప్రోత్సాహకాలు మంజూరు చేయాలని కోరడం జరిగింది. జిల్లాలో గిరిజన తండాలకు కాలనీలకు సిసి రోడ్లు మరియు త్రాగునీరు ఇతరత్రా మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి గిరిజన సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ సాకే ముసలయ్య, కళ్యాణ దుర్గం సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, లోక్య నాయక్ వివేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చారితత్మకం... ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త యుగం..

రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ



**సోమందేపల్లి టౌన్ మార్చి 26 మనం న్యూస్ :** దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన జరగడం చారిత్రాత్మకమని, ఉత్తరాంధ్ర చరిత్రలో అభివృద్ధితోపాటు, దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలుస్తుందని రాష్ట్ర ఉప్పర సగర కమిటీ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంటు శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణ మన్నారు.దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఒక ప్రపంచ స్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం నాడు కేంద్రమంత్రి కుమారస్వామి, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు .దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుంది. అలాగే లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టిం చబడతాయి. స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుంది.స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయి.కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శక పాలసీలు, వేగవంతమైన అనుమతులు పెట్టుబడులనుఆకర్షించడంలోకీలకపాత్ర పోషించాయన్నారు.అలాగే ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయంటే అది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం మంత్రి నారా లోకేష్ కృషి ఈ ప్రాజెక్ట్ వెనుక ప్రధాన శక్తి. పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, ప్రత్యక్ష సమన్వయం, తక్కువ సమయంలో క్లియరెన్సు పూర్తి చేయించడం ద్వారా ఈ ప్రాజెక్టు సాధించా రన్నారు. కేవలం ఒక జూమ్ కాల్ మీట్తోనే దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని ఉత్తరాంధ్రకు తీసుకొచ్చి పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ను స్వర్గధామిగా నిలపడం జరిగిందన్నారు.జాబ్ ఫస్ట్ విజన్తో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ముందుకుతీసుకెళ్లినప్రాజెక్ట్ ఇది. యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాదు.. పారిశ్రామిక ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతుంది.ఈ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందు తోంది. పోర్ట్ కనెక్టివిటీ, రహదారి, రైల్వే సదుపా యాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుంది.యం.యస్.యం.లు చిన్న పరిశ్రమలు ఈ ప్రాజెక్ట్ వల్ల అభివృద్ధి చెందు తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభి స్తుంది.ఆర్థిక రాజధానిగావిశాఖను, రాష్ట్రవృద్ధి, పారిశ్రామిక విస్తరణ, పెట్టుబడులప్రవాహం,5,465ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలొస్తాయి. ఈ ప్రాజెక్టు రెండు దశలో స్ట్రీర్తి కానుంది. మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నులు (ఎంటీపీఏ), రెండో దశలో 10.5 ఎంటీపీఏ ఉత్పత్తి జరుగుతు ంది. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటు లోకి రానున్నాయి.ఈ స్టీల్ ప్లాంట్తో పాటు 50 ఎంటీపీఏ సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును నిర్మించనున్నారు. రూ.11,192 కోట్లతో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటుచేస్తారు.దీనిద్వారా6వేలమందికి ఉద్యోగాలొస్తాయి. ఇక్కడి నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి నిర్మాణం కూడా జరగనుంది అని తెలిపారు. సమావేశములో సోమందేపల్లి మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేశులు,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,జనసేన రంగేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం



**రాప్తాడు, మార్చి 25, మనంన్యూస్:** రాప్తాడు మండలం హంపాపురంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఇంచార్జ్ ధర్మవరపు మురళి చొరవతో పరిష్కారం లభించింది. దీంతో గ్రామంలోని స్థానికులు, రైతులు యువకులు,మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నుంచి కందుకూరు రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మించి సౌకర్యం కల్పించారు. దాదాపు రూ.కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించి నిర్మాణం పనులు చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తీ కావడంతో హంపాపురం, కందుకూరు గ్రామాల ప్రజలకు సౌకర్యం లభించింది.

# ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము ప్రవేశాలుకు దరఖాస్తులు చేసుకోండి



**ధర్మవరం అర్బన్ మార్చ్ 26 మనంన్యూస్ :** పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల పిఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం-2026-27 సంవత్సరం కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. అనంతరంవారుమాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పరీక్ష ఫీజులలో ఎస్సీ, ఎస్టీ వారికి 150 రూపాయలు, ఓసి, బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు 200 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఈసి గ్రూపులు కలవని తెలిపారు. పదవ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్ ప్రకారం సీట్లు లభిస్తాయని తెలిపారు. అంతేకాకుండా ఎంపీసీ, బిపిసి విద్యార్థులకు ఐఐటి, జేఈఈ, నీట్, ఎంసెట్ లకు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో కోచింగ్ ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. బాలికలకు ఉచిత వసతి సౌకర్యం కలదన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ఎందుకని, సెల్ నెంబర్ 798117156 8కు గాని 6305974274కు గానిసంప్రదించాలన్నారు.కావున ఈ అవకాశమును తల్లిదండ్రులు తమ పిల్లలకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

రేవలేషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర విన్నపం



**ధర్మవరం అర్బన్ మార్చి 26,మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని తుంపర్తి కాలనీ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి ,ఎమ్మార్వో సురేష్ బాబుకి వినతి పత్రాన్ని స్థానికులు,రేవలేషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు అందజేశారు. గురువారం పోతులనాగేపల్లి రెవిన్యూ పొలంలో నిర్మాణం చేసిన జగనన్న కాలనీ ప్రజా సమస్యలను ఆర్డీవో, తహసిల్దారు లు పరిశీలించారు. అనంతరం ఆర్.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర అధికారులకు సమస్యలు వివరిస్తూ... పట్టణానికి సమీపంలోని తుంపర్తి కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నిరుపేదలకు నివాస సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కాలనీలో ప్రస్తుతం సుమారు 1300 వందల కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. అయితే ఇంత పెద్ద జనాభా ఉన్నప్పటికీ కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడతా మన్నారు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ రేషన్ షాపులు, తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్డీవో, ఎమ్మార్వోని కోరడం జరిగిందన్నారు. స్పందించిన అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే దిశగా మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,బాబు నాయక్, రంగస్వామి, సురేష్,ఓంనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బొగ్గుల బట్టీల్లో బాల్యం బుగ్గి

- అటవీశాఖ అధికారుల అండతో వేపరాల మాఫియా చెలరేగిపోతోంది
- బట్టీల వద్ద కార్మికులకు సౌకర్యాలు కల్పించడం లేదు
- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు





**అనంతపురం మార్చి 26 మనం న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలో బొగ్గుల బట్టీల అక్రమ దందాపై గతంలోనే బహుజన్ సమాజ్ పార్టీ స్పందించింది. కాకపోతే యధావిధిగా సాగుతున్న ఈ దందాపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు గురువారం మీడియాకు తెలిపాడు. దీని వెనుక అధికారుల హస్తం ఉందా? లేక అధికార పార్టీ నాయకుల హస్తముందా ?ఇతర పార్టీ నాయకుల ప్రమేయం ఉందా. అనే విషయంపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నా యని నాగరాజు అన్నాడు. చిందనూరు నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం మండలం వేపరాల, కనేకల్లు మండలం రచ్చుమర్రి గ్రామ సమీపంలో అక్రమ బొగ్గుబట్టీలు బాగా పెరిగిపోతున్నాయి. పర్యావరణానికి తీవ్రము ముప్పు వాటిల్లుతుంది. స్థానికులు శ్వాస సంబంధ రోగాల బారిన పడుతున్నారు. అక్రమార్కులు అటవీ శాఖ అధికారుల కళ్ళుగప్పి చేస్తున్నారా? అధికారుల ప్రోత్సాహం చేస్తున్నారా?ప్రభుత్వ ఆదాయానికి గండి కోట్టి కోట్లకు పొడగలు ఎక్కుతున్నారు. వేపరాల గ్రామంలో బొగ్గుల బట్టీల నిర్వాహకులు అనుమతులు తీసుకున్న కీలాన్స్ తో పాటు అనధికారికంగా పెద్ద ఎత్తున ఓపెన్ బట్టిలలోబొగ్గులుకాలుస్తూఅక్రమాలకు పాల్పడుతున్నాడు. గ్రామంలో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. అధిక లోడుతో ట్రాక్టర్లలో కలప తరలించడం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. బట్టీలలో కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.



బాల బాలికలు చదువుకు దూరం అవుతున్నారు. పని చేసే చోట మహిళా కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా బట్టీల నిర్వాహకులు సౌకర్యాలను విస్మరించారు. వేపరాల లచ్చుమేరీ గ్రామాల్లో అనధికారిక బొగ్గుల బట్టీల నుంచి తయారవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే నల్లబంగారం రాత్రికి రాత్రి పక్క రాష్ట్రాలకు తరలిపోతోంది. అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, స్థానిక పోలీస్ అధికారులు చర్యలు తీసుకుని బొగ్గుల మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టించుకోవటం లేదు. పర్యావరణ, రెవిన్యూ శాఖ మరియు స్థానిక పోలీస్ వారు అధికారులు దృష్టి లేకుండా. నడుస్తున్నాయా,? వారి అండదండలతో నడుస్తున్నాయా? నడుస్తున్న అక్రమ బట్టీల పై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సమీపంలో గత కొద్ది నెలలుగా బొగ్గుల బట్టీలు బాగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో రహస్యంగా నిప్పు పెట్టి అడవి కలప కాల్చి బొగ్గులు తయారు ప్రస్తుతం ఈ ప్రాంతాలలో పదుల సంఖ్యలో పట్టీలు నిర్వర్తిస్తున్నారు. ఒక బట్టి నుంచి 100 క్వింటాళ్ల బొగ్గు తయారవుతుంది. ముడి సరుకు అడవి నుంచి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి కలప దుంపలు తీసుకురావడం జరుగుతుంది. పర్యావరణ ప్రభావం చాలా ఎక్కువ భారీ పొగా కాలుష్యం వల్ల స్థానికులు శ్వాస సంబంధిత సమస్యల మరియు పంటలు దెబ్బ తినడం అటవీ సంపద నాశనం కావడం జరుగు తుంది. అటవీశాఖచట్టం1980 ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు పర్యావరణ అనుమతులు లేకుండా కొన్ని నడుస్తున్నాయి. కొన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇచ్చినా అనుమతులు ఒక విధంగా ఉంటే వీరు నియమా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారు. రాత్రంతాపొగతోఊపిరాడకుండా ఉంటు ంది. పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటవీశాఖ అధికారులు స్థానిక పోలీసులు తహసిల్దార్ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు చాలాసార్లు దీనిపై కంప్లైంట్ చేసిన ఎవరు స్పందించడం లేదని వాపోతున్నారు. అటవీ శాఖ పోలీస్ పర్యావరణ శాఖ వెంటనే దీనిపై రైడ్ చేసి పట్టిలను కూల్చివేయాలని. అక్రమ బొగ్గు రవాణాపై కఠిన చర్యలుతీసు కోవాలని స్థానికులఆరోగ్యం పర్యావరణ రక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు అన్నారు. దీనిపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవా లని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యమంత్రి, దృష్టికి కలెక్టర్ దృష్టికి అదేవిధంగా రాష్ట్రస్థాయి అధికారులదృష్టికి తీసుకెళుతుంది అని చిందనూరు నాగరాజు తెలిపారు. గతంలోని బహుజన్ సమాజ్ పార్టీ ఈవిషయంపైఎన్నోసార్లుఅధికారుల కంప్లైంట్ చేయడం జరిగింది. ఇప్పటికీ అధికారులు స్పందించలేదు స్పందించకపోతే, ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని నాగరాజు తెలిపారు.



## జల్ జీవన్ మిషన్‌కు రూ.9355కోట్ల మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం మార్చి 26 మనం న్యూస్:** జల్ జీవన్ మిషన్ ద్వారా 7 ఏం వి ఎస్ ప్రాజెక్టులకు రూ.9,355 కోట్ల పరిపాలనా అనుమతి ఇవ్వడం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురువారం జి.ఓ. నెం. 53 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. జల్ జీవన్ మిషన్ కింద రాయదుర్గం నియోజకవర్గాన్ని ఎంపికచేస్తూ రూ.390 కోట్ల నిధులు కేటాయిస్తూ, రాష్ట్ర కేబినేట్ ఇదివరకే నిర్ణయం తీసుకుందన్నారు. సదరు నిర్ణయానికి సంబంధించి గురువారం అధికారిక ఉత్తర్వులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. దీనివల్ల రాయదుర్గం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. రోజుకు ఒక్కో వ్యక్తికి 55 లీటర్ల త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంబంధిత మంత్రులు, అధికారులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉండి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి తీసుకుం టున్న చర్యలు అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో భవిష్యత్తులో ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు మరెన్నో కొనసాగుతాయనే ఆశాభావం కాలవ వ్యక్తం చేశారు.

## మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం అర్బన్ మార్చ్ 26 మనంన్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి పదవీ బాధ్యతలను గురువారం స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ప్రత్యేక అధికారికి పుష్పగుచ్చంఅందించి సన్మానంచేశారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము,కలెక్టర్ఆదేశాలమేరకు తాను బాధ్యతలను స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.తనవిధులను బాధ్యతగా నిర్వర్తిస్తానని, పురపాలక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని చెప్పారు.

## ఓంకార్ ఔదార్యం

- రామాలయానికి రూ,50 వేలు విరాళం
- ఎమ్మెల్యే స్ఫూర్తితో విరివిగా సేవా కార్యక్రమాలు

**అనంతపురం, మార్చి 26 మనంన్యూస్:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోనీ టిడిపి యువనాయకుడు 42వ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ ఓంకార్ రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా 6వ రోడ్డులోని రామాలయంలో ఘనంగా వేడుకల నిర్వహణకు రూ, 50వేలు విరాళం అందించారు. శ్రీరామనవమి రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఓంకార్ రెడ్డి 50వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఓంకార్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్ఫూర్తితో తన డివిజన్ నందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు 42వ డివిజన్ నందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తొండపునాటి రమేష్, చేపల హరి, దబ్బర కుమారస్వామి నాయుడు, మణిరవి వాల్మీకి, జోగి రాజేంద్ర, కరీం, శ్రీనివాసులు, సంజీవ్ కుమార్, రామాంజి, సురేష్, మెడికల్ బాబా, విజయ్, శ్రావణ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు తాత్కాలిక అధ్యక్షుడిగా తరిమెల సూర్యనారాయణ

### అనంతపురం జిల్లా మాల మహానాడు అత్యవసర సమావేశంలో జిల్లా తాత్కాలిక అధ్యక్షులుగా తరిమెల సూర్యనారాయణ ఎంపిక



**అనంతపురం, మార్చి 26 మనం న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు అనంతపురం జిల్లా మాల మహానాడు సంఘం అత్యవసర సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి చలపతి మాట్లాడుతూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు జొల్లు ఓబులరాజు తన వ్యక్తిగత కారణాల దృష్ట్యా జిల్లా అధ్యక్ష పదవి నుండి వైదొలగుతున్నట్లు ప్రకటించారని అందుకు గానుప్రస్తుతంకొత్త జిల్లా తాత్కాలిక అధ్యక్షుడిగా తరిమెల సూర్యనారా యణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలియజేశారు . ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ ఆదేశాలను మాల కులస్తులకు ఏర్పడిన ప్రతి సమస్యను భాద్యతగా తీసుకొని వారికి న్యాయం చేకూరేలా చేస్తానని సూచించారు. మన సంఘంలోని ప్రతి సభ్యుడి అభిప్రాయాలను, సమస్యలను వ్యక్తపరిస్తే ఆ సమస్యలు పరిగణలోనికి తీసుకుని పరిష్కరిస్తానని, జిల్లాలోని ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేస్తానని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మూర్తి మాట్లాడుతూ ఎస్సీ లకు సంబంధించిన ఎన్నో పథకాలు ప్రభుత్వం విడుదల చేసినా వాటిని మాల కులస్తులు సరిగా సద్వినియోగం చేసుకోలేదని, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఎస్సీలకు భూ పంపిణీ వంటి 12 రకాల జీవో లు ఉన్నాయని వాటిని మనమందరం కలిసి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తాత్కాలిక అధ్యక్షులు తరిమెల సూర్యనారాయణ , జిల్లా గౌరవ అధ్యక్షులు గండి సోమశేఖర్ జిల్లా యూత్ అధ్యక్షులు మనోజ్ జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎస్ రమాదేవి జిల్లా ఉపాధ్యక్షులు ఏసు పాదం అనంతపురం అర్బన్ అధ్యక్షులు మారుతి, టౌను ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# పేద ప్రజలకు నిజమైన ఉగాది, శ్రీరామనవమి వచ్చింది

**▪ బత్తలపల్లిలో ఫాదర్ ఫెర్రర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన శ్రీరామ్ ▪ ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం**



**బత్తలపల్లి, మార్చి 26 మనంన్యూస్** : లక్షలాది మందికి సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన నేపథ్యంలో ఆయన బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించారు. ఫాదర్ ఫెర్రర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ గత ఐదున్నర దశాబ్ధాలుగా అందిస్తున్న సేవ కార్యక్రమాల వలన లక్షల మంది లబ్ధి పొందారన్నారు. అసలు ఆర్డీటీ సాయం పొందని కుటుంబం దాదాపుగా ఉండదన్నారు. కరోనా సమయంలో ఉన్నత వర్గాలు సైతం ఇక్కడ చికిత్సలు పొందారని గుర్తు చేశారు. అలాంటి సంస్థకు కష్టం వచ్చినప్పుడు ఇది ప్రజలకొచ్చిన కష్టంగా ప్రభుత్వం భావించిందన్నారు. మంత్రి నారా లోకేష్ మన ప్రాంత ప్రజలకన్నా ఎక్కువగా ఆర్డీటీతో బంధం పెంచుకున్నారన్నారు. ఆ సంస్థ సేవలకు ఎక్కడా ఆటంకాలు కల్గకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఢిల్లీ స్థాయిలో అనేక సంప్రదింపులు జరిపారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు పరిస్థితిని వివరించి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయ్యేలా చేశారన్నారు. ఈ ప్రకటన తర్వాత ఇన్ని రోజులు ఆందోళన చెందిన పేదలకు నిజమైన ఉగాది, శ్రీరామనవమిపండుగలువచ్చినట్టుగా భావిస్తున్నారన్నారు. ఆర్డీటీ సంస్థ అందించే సేవకు ఎల్లలు ఉండవని.. వాటికి అంతరాయం కూడా ఉండదన్నారు. ఆ సంస్థకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని.. అంతే కాకుండా ఆ సంస్థ చేసే కార్యక్రమాల్ని మరింత విస్తృతం చేసేలా ప్రోత్సహిస్తుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. బత్తలపల్లి, తాడిమర్రి తెదేపా మండల కన్వీనర్ లు గోను గుంట్ల నారాయణరెడ్డి, కూచి రాము, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముళ్లగూరి అయ్యప్ప, రాష్ట్ర రైతుసంఘం నాయకుడు ముదిగుబ్బ రమేష్ బాబు, జిల్లాఉపాధ్యక్షుడుసుబ్బరాయుడు,క్లస్టర్ ఇంచార్జిలో నెట్టం రమణ, కాకర్ల సురేంద్ర, రైతు సంఘం నియోజవర్గం అధ్యక్షుడు, నాయకుడు చల్లా శ్రీనివాసులు, నెట్టెం అశోక్, బోయపాటి అప్పస్వామి, ముళ్లగూరు వెంకటేష్, తరిగోపుల జయచంద్ర నాయుడు, తుమ్మల మనోహర్ నాయుడు, కేసుగాళ్ళ శ్రీనివాసులు, , తాడిమర్రి సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం నూతన కార్యవర్గం ప్రకటింపు



**పెనుకొండ మార్చి 26 మనంన్యూస్** : పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం 16-03-2026న నోటిఫికేషన్ జారీ చేయగా, 26-03-2026 వరకు ఎవరూ పోటీ నామినేషన్లు దాఖలు చేయక పోవడంతో, నామినేషన్లు వేసిన అభ్యర్థులనే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. 20262027 సంవత్సరానికి గాను బార్ అసోసియేషన్ కార్యవర్గం కొనసాగుతుందని చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ డి. నాగరాజు మరియు అసిస్టెంట్ చీఫ్ఎలక్షన్ ఆఫీసర్ ఎన్.వి. శివశర్మ తెలిపారు. నూతన కార్యవర్గం వివరాలు: అధ్యక్షుడువి. శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడుజి. లక్ష్మీనారాయణ ,కార్యదర్శి: కె. అశ్వత్ నారాయణ,సంయుక్త కార్యదర్శి: ఏ. నారాయణ,ఖజాంచి: కే. హరీష్,లైబ్రరీ కార్యదర్శి: బి. బాలాజీ,స్పోర్ట్స్ & కల్చరల్ కార్యదర్శి: వి. జావిద్ హుస్సేన్,ఎగ్జిక్యూటివ్ మెంబర్: ఎల్. విక్రాంత్ నాయక్,సభ్యులు: ఆర్. నాగిరెడ్డి, బి. లీలారాణి, ఎం. రవి, పి. సోమశేఖర్నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మిత్రులు, సహ న్యాయవాదులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.



# వాడ వాడలా పార్టీ జెండా ఎగరాలి

**▪ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు ▪ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, కమిటీల ఏర్పాటుపై సమావేశం**
**▪ పీ4 అమలు ఏడాది వేడుకపై అధికారులతో సమీక్ష ▪ పీ4 కార్యక్రమం మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఎమ్మెల్యే సునీత**



**రాప్తాడు,మార్చి 26,మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ జెండా వాడ వాడనా ఎగరాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం లోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ఛార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 29న ఆవిర్భావ దినోత్సవం రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న దానిపై చర్చించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు ప్రతి చోట పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. ఇందులో పార్టీ సానుభూతిపరుల దగ్గర నుంచి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు హాజరుకావాలన్నారు. ముఖ్య నాయకుల ఇళ్ల పై జెండా ఎగురవేయాలని సూచించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కు నివాళితో పాటు ఇతర కార్యక్రమాలపై సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న కమిటీల ఏర్పాటుపై కూడా చర్చించారు. నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను పూర్తి చేయాలని.. ఇందులో పార్టీ కోసం పని చేసిన వారికి, భవిష్యత్ లో చురుగ్గా పని చేసే వారికి అవకాశం ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లోను చురుకైన బీఎల్ఏ లను నియమించాలన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా.. గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ఉండాలన్నారు. మరోవైపుప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరూ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు... పీ4 అమలు ఏడాది వేడుకపై అధికారులతో సమీక్ష...ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4-జీరో పావర్టీ కార్యక్రమం అమలు ఏడాది పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే సునీత సమీక్ష నిర్వహించారు. తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రామ్మోహన్, రాప్తాడు ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ౹ా4 జీరో పావర్టీ కార్యక్రమం అమలై ఏడాది పూరైన సందర్భంగా మార్చి 31న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శులు, బంగారు కుటుంబాలు భాగస్వామ్యులు కావాలన్నారు. వారితో పరస్పర చర్చలు నిర్వహించి.. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నదానిపై చర్చించాల్సి ఉంటుందన్నారు. అలాగే మార్గదర్శులకు సత్కార కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. భవిష్యత్ లో ఈ కార్యక్రమంలో మరి కొంత మంది మార్గదర్శులను భాగస్వామ్యం చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు...



# మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**కూటమి నాయకులు ప్రజలకు సూచన**



**ధర్మవరం అర్బన్ మార్చి 26 మనంన్యూస్** : మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉందామని మంత్రి కార్యాలయ ఇన్ఛార్జ్ హరీష్ బాబు, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి ప్రజలకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తడి పొడి చెత్త సేకరణ కోసం 20 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన మూడు చక్రాల సైకిల్లను వారి చేతుల మీదుగా వెంకటేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపల్లెలుపట్టణానికి పట్టుకొమ్మలన్నారు. గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చొరవ చూపుతున్నార న్నారు. వీరి ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచా యతీలో ఇంటింటా చెత్త సేకరణ చేయడానికి ప్రత్యేకంగా మూడు చక్రాల వాహనాలను అందిస్తున్నారన్నారు. వీటిని దుర్వినియోగం చేయకుండా ఆయా పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలని చెప్పారు. మురుగునీటి, తడి, పొడి చెత్తను సక్రమంగా సేకరణ చేసి పల్లెల్లో



వర్మి కంపోస్టు యాడ్ ద్వారా సంపద సృష్టించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి అబ్దుల్ నబీ, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డ్ డిప్యూటీ ఎంపీడీవో శేషావలి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రామాంజనేయులు, గొట్లూరు శీన, ఏలుకుంట్లరమణ, విజయ సారధి, ఆ దెప్పా నాయుడు, జంగం నరసింహులు, బిజెపి నాయకుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వీరాపురం గ్రామానికి బీటి రోడ్ నిర్మాణం

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మండల కూటమి కుటుంబ సభ్యులు**

**అమరాపురం,మార్చి 26,మనంన్యూస్:** అమరాపురం మండలం వీరాపురం గ్రామానికి బిటి రోడ్డు పునః నిర్మాణంనకు శుక్రవారం కూటమి కుటుంబ సభ్యులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూచాలా అధ్వానశీగ తయారైన రోడ్లను వైసిపి ప్రభుత్వ హయాంలో పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ఎన్నికల ప్రచారంలో వీరాపురం గ్రామానికి టిడిపి అభ్యర్థి ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలతో పాటు స్థానిక టిడిపి నాయకులు వెళ్ళినప్పుడు ఆ గ్రామ ప్రజలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరాపురం పాత ఎస్సీ కాలనీ నుండి వీరాపురం వరకు గుంత లుమయమైన రోడ్డును బిటి రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన విషయం తెల్సిందేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే రూ కోటి నిధులతో వీరాపురం గ్రామానికి కొత్తగా బిటి రోడ్డు పునః పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,స్థానిక టిడిపి నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్,టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్నమ్మ నరసింహమూర్తి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ చన్నప్ప, డైరెక్టర్ దాదాపీర్, మండలడీలర్‌సంఘం అధ్యక్షుడు బంగారు పాళ్యం తిప్పేస్వామి, టిఎన్టియుసి కార్యదర్శి మంజునాథ్, డీలర్ రమేష్, వీరాపురం నాయకులు రఘు, మాళప్ప, సిద్ధేశ్వర, శివన్న,తదితరులు కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి



**డి.హీరేహాళ్ మార్చి 26 మనంన్యూస్ :** మండల పరిధిలోని కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం ఉదయం విద్యార్థిని విద్యార్థులతో లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి. సత్యనారాయణ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమంలో ముచటించినట్టు వారు తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ మీ తల్లిదండ్రుల యొక్క ఆశలు ఆశయాలకు అనుగుణంగా మీరు ఎదగాలి. మార్కుల కోసం వేట కొనసాగించకుండా జ్ఞానం కోసం వేట కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎవరైతే తల్లిదండ్రులు చెప్పిన మాటకు అనుగుణంగా నడుచుకుంటారో వాళ్ళ జీవితం ఎప్పుడూ ఉజ్వలంగా ఉంటుంది అని తెలియజేశారు. మనకు చిన్న నిప్పు చిన్న వెలుతురుని ఇస్తుంది పెద్ద నిప్పు పెద్ద వెలుతురుని ఇస్తుంది అదేవిధంగా మనం పెట్టుకునే ఆశయం ఉన్నతంగా ఉండాలి. మీరు 5జి 4జి లను కాకుండా గురూజీలను నమ్ముకుంటే మీ జీవితంలో ఎక్కడ తప్పుటడుగు వేయకుండా సక్రమమైన మార్గంలో పయనించి మీరు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు కావున గురువులు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది. తర్వాత విద్యార్థులు సివిల్స్ పరీక్షల్లో నెగ్గాలంటే మన ప్రణాళిక ఏ విధంగా ఉండాలి. మనకు ఏ రంగంలో ఎక్కువగా రాణించగలము అని ఎలా తెలుసుకోవాలి లాంటిఅనేకమైన ప్రశ్నలకుసమాధానాలుఇచ్చినట్టు వారు తెలిపారు. కరస్పాండెంట్ ఎం వన్నూర్ స్వామి మాట్లాడుతూ మీ విలువైన సమయాన్ని మా విద్యార్థుల కోసం వెచ్చించి వారిలో నిగూఢంగా ఉన్న అనేకమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి నివృత్తి చేసినందుకు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు మరియు యాజమాన్యం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి కమిషనర్ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## శింగనమలలో శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై గ్రామస్థుల సమావేశం



**సింగనమల మార్చి 26 మనంన్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ, శ్రీ, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకల గురించి రామాలయంలో గ్రామస్థులంతా సమావేశమై చర్చించడం జరిగింది. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ మహోత్సవాన్ని ఈసారి కూడా మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏకమయ్యారు. కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు, సేవా కార్యక్రమాలు, భక్తుల కోసం తీర్థప్రసాదం, సాంప్రదాయ కార్యక్రమాలు వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామ పెద్దలు, యువకులు, కలిసి ఏర్పాట్ల బాధ్యతలను పంచుకుని మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంకల్పబద్ధంగా ముందుకు రావాలని నిర్ణయించారు. అందరి సహకారంతో కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా జరపాలని గ్రామస్తులు తెలిపారు.

# ధర్మవరానికి రూ. 421 లక్షల తాగునీటి ప్రాజెక్టులు..

**– బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రిలో నీటి ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు**



**ధర్మవరం అర్బన్, మార్చి 26, మనంన్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం పి ఆర్ డి ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్– సెకండ్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు తాగునీటి సరఫరా పనులకు పరిపాలన అనుమతులు మంజూరైనట్లు గురువారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పనులు మొత్తం రూ.421.11 లక్షల వ్యయంతో అమలు చేయనున్నట్లు వివరించింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణ, ప్రభుత్వంతో సమన్వయం వల్లే ఈ పనులు సాధ్యమైనట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రికృషి చేస్తున్నట్లు తెలిపింది. బత్తలపల్లి మండలం కటంకుంట గ్రామానికి రూ. 7.08 లక్షలు, పాత్యాపురం గ్రామానికి రూ.8.40 లక్షలు, ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు పరిసర 17 హాబిటేషన్లకు రూ.274.74 లక్షలు, తిమ్మనాయన పాలెం గ్రామానికి రూ.50.70 లక్షలు, తాడిమర్రి మండలం నిడిగళ్ళు గ్రామానికి ₹46.14 లక్షలు, భీమ్రాయుని పేట గ్రామానికి రూ.34.05 లక్షలు మంజూరుచేసినట్లుమంత్రి కార్యాలయం పేర్కొంది. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు నిరంతరం కృషి చేస్తున్నారు. గతంలో ఉన్న నీటి కొరత సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ పనుల అమలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయని మంత్రి కార్యాలయం వివరించింది. ధర్మవరం అభివృద్ధి దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

## సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఐటీ ప్రరిశ్రామిక రంగంలో ముందుంజ

**– రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ**



**మడకశిర,మార్చి 26,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పో తుందని రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీ నారాయణ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటి, పారిశ్రామిక రంగాలను బ్రాండ్గా నిలబెట్టిన ఏకైక నాయకుడు గౌరవనీయులు సిఎం చంద్రబాబునాయుడున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా మరో ఐటి పారిశ్రామిక రాష్ట్రంగా తిద్దీదిద్దాలన్న ఒక సంకల్పంతో ముందుకు సిఎం దూసుకు వెళ్తున్నారన్నారు. దీనిలో భాగంగానే విశాఖలో గూగుల్ ఏ1 కంపెనీని తీసుకొచ్చి దేశంలోనే ఏపీ రాష్ట్రాన్ని ఒక బ్రాండ్గా నిలబెట్టెందుకు సిఎం శ్రమిస్తున్నారన్నారు. విజినరి లీడర్ అయినా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అయ్యిందన్నారు , అలాగే ప్రపంచ అగ్రగామి స్టీల్ సంస్థ ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి భూమి పూజ కార్యక్రమం కూడా నిర్వహించిన విషయం తెల్సిందే నన్నారు. సుమారుగా 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పల్ స్టీల్ ప్లాంట్ పెట్టనుందన్నారు. ఇది ఒక చరిత్రత్మక ఘట్టమన్నారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో దాదాపుగా 2600 ఎకరలలో నిర్మించనుందన్నారు. 2029లో పూర్తిస్థాయి ముగించుకుని మొదటి దశలో 7 మెట్రిక్ టన్ ఉత్పత్తి చేయనుందన్నారు .అలాగే 2033 సంవత్సరానికి 18 నుంచి 24 మెట్రిక్ టన్ పూర్తిస్థాయి ఉత్పత్తి చేయనుందన్నారు. దీనిలో భాగంగా దాదాపు 35 వేల మందికి ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు, రెండు లక్షల మందికి ప్రత్య క్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. కోస్తాఆంధ్రాలో వ్యవసాయ పరంగా, వాణిజ్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిన జిల్లాలుగా అభివృద్ధి చెందుతున్న విషయం తెల్సిందే నన్నారు. నేడు నూతనంగా పారిశ్రామిక పరంగా అర్సెలర్ మిట్టల్ నిప్పల్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడి పెట్టడం ఏపీ ప్రజలకు గర్వకారణంగా ఉందిమన్నారు . దింతో దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మారుస్తున్న మన విజనరీ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పా రిశ్రామిక మంత్రి టీజీ భరత్ తదితరులకు నిరుద్యోగుల పరంగా, యూత్ పరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పరంగా వారందరికీ చైర్మన్ ధన్యవాదాలు తెలియజేసారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- శ్రీరామరెడ్డి తాగునీటి ప్రాజెక్ట్ ద్వారా సక్రమంగా తాగునీరు అందించాలి
- ఉమ్మడి అనంతపురము జిల్లాపరిషత్ సిఇఓ శివశంకర్



**అమరాపురం,మార్చి 26,మనంన్యూస్:** అమరాపురం మండలంలోని ఏ ఒక్క గ్రామాల్లో కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిందిగా ఉమ్మడి అనంతపురము జిల్లా పరిషత్ సిఇఓ శివశంకర్ అధికారులకు,సిబ్బందికి తెలిపారు. అమరాపురం మండలంలో ఆయనతో పాటు డెప్యూటీ సిఇఓ రానసుబ్బయ్య స్థానిక ఎంపీడీఓ డి.రామారావు, డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ తదితరులు కలసి సుడిగాలి పర్యటన చేపట్టారు. పలు గ్రామాలకు శ్రీరామ రెడ్డి తాగునీటి ప్రాజెక్ట్ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడం సమాచారం అందుకున్న వారు శ్రీరాంరెడ్డి తాగునీరు పైపు లైన్లను సిఇఓ, డెప్యూటీ సిఇఓ లు స్వయంగా పరిశీలించారు. అనంతరం అయన ఎంపీడీఓ కార్యాలయంలోని వివిధ రికార్డులను తనిఖీలు చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులు పట్ల వారు ఎంపీడీఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి ఇఓ మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఎండలు రోజురోజుకి బలపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి పరిస్థితులలో కూడా ప్రజలు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా అయన అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రతి గ్రామానికి కూడా శ్రీరామరెడ్డి తాగునీరును సక్రమంగా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, వీధిదీపాలు ఏర్పాటు,పరిసరాలను పరిశుభ్రత,పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. అదేవిదంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా పంచాయతికి ఆదాయ వనరులైన చింత ఫలాశయం,వారపు సంత,దినసరి సంత తదితర వాటిని బహిరంగ వేలం పాటను వేగవంతం చేయాలన్నారు. అదేవిదంగా ఇంటిపన్ను, తదితర పనులు వసూలు ముమ్మరం చేసి వంద శాతం పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛాశీద్ర,స్వర్ణాశీద్ర పథకం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాల్సిందిగా అయన అధికారులకు,పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది,మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.



## నోయిడాలో ఘనంగా ఉగాది ఉత్సవాలు



**అనంతపురం మారుతి 26 మనంన్యూస్:** గ్రేటర్ నోయిడాలోని శారదా విశ్వవిద్యాలయంలో బుధవారం తెలుగు కమ్యూనిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన "తరంగణి 2026 ఉగాది సంబరాలు" అత్యంత ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఉగాది ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. తెలుగు సంప్రదాయాలు, సంస్కృతిని దూర ప్రాంతాల్లో కూడా ఇంత అందంగా నిలబెట్టుకుంటూ ఉత్సాహంగా జరుపుకుంటున్న విద్యార్థులను చూసి చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.






## బాలకృష్ణకు అంబికా లక్ష్మీనారాయణ శుభాకాంక్షలు

**అనంతపురం మార్చి 26 మనం న్యూస్ :** ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తన నటనతో అఖండ ఆంధ్రుల అభిమానాన్ని సురగున్న నందమూరి బాలకృష్ణ హిందూపురం ప్రజలకు ఎమ్మెల్యేగా సేవ చేయడం హర్షించదగ్గ విషయమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ సెల్ ఫోన్ రిపేరింగ్‌ల ఉచిత శిక్షణ

– ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,మార్చి 26,మనంన్యూస్:** నిరుద్యోగుల ఉపాధి కోసం ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణా సంస్థ(రూడ్ సెట్) ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, సెల్ ఫోన్ రిపేరిలో ఉచితశీగా శిక్షణా ఇవ్వ నున్నట్లు ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. గురువారంతన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ఏప్రిల్ 2నుంచిమే 1వరకు శిక్షణ తరగతులు జరుగు తయన్నారు.ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగయుకులు అందరుఅర్హులేనన్నారు.వయస్సు 19సంవత్సరాలు నుండి 50 సమావత్సరాలు లోపు ఉండాలన్నారు.శిక్షణతో పాటు,భోజన వసతి పూర్తిగాఉచితమన్నారు.మరిన్నివివరాలకు 9492583484, 9618876060 నంబర్ లకు ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా ఎంపీడీఓ రామ రావు కోరారు.

# వడ్డెరల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం

– వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజుల కేటాయింపు పట్ల హర్షాతిరేకాలు – జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్

**అనంతపురం, మార్చి 26 మనం న్యూస్ :** నారా లోకేష్ చారిత్రాత్మక నిర్ణయం వడ్డేరల జీవితాల్లో వెలుగులు నింపింది. వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజుల కేటాయింపుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల వడ్డేర సామాజిక వర్గం అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, టిడిపి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ ఒక ప్రకటనలో తెలిపాడు.ఇది వడ్డేరల ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి.మాట తప్పని నేత, హామీ నిలబెట్టుకున్న లోకేష్:యువనేత లోకేష్ తమ పాదయాత్రలో వడ్డేరలకు ఇచ్చిన హామీని నిల



బెట్టుకుని, మాట తప్పని నేతగా నిలిచారు. ఇచ్చిన హామీ ప్రకారం వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజులను కేటాయించడంలో చొరవ చూపిన లోకేష్ కి,కూటమి ప్రభుత్వ పెద్దలకు మా సామాజిక వర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతు న్నాము. చారిత్రాత్మక నిర్ణయం, ఆర్థికాభివృద్ధికి బాటలు: వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజులు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ఈ నిర్ణయంతో వడ్డేర సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా ఎంతో ఎదగడానికి అవకాశం ఉంది. వడ్డేరల చిరకాల వాంఛను నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు, నారా లోకేష్‌కు కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు. సామాజిక వర్గానికి దక్కిన గౌరవం:"వడ్డేరల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతం. లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం మైనింగ్ లీజులను కేటాయించడం మా సామాజిక వర్గానికి దక్కిన గౌరవం," అని వడ్డే వెంకట్ తెలిపాడు.

# 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక సమావేశం
- సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓలు, తహసీల్దారు



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 25 మనంన్యూస్ :** నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిషేధిత జాబితాలో ఉన్న 22ఏ, డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్‌కలెక్టర్‌సి.విష్ణుచరణ్,డిఆర్ఓ ఏ.మలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేగవ ంతంగా డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో వందలాది డాటెడ్ ల్యాండ్స్ క్లెయిమ్స్ ని, 22ఏ కేసులను పరిశీలించి, విచారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ, నియోజకవర్గ సదస్సు జయప్రదం చేయండి

వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, ప్రభుదాస్

**నార్పల మార్చి 26 మనంన్యూస్ :** మండల కేంద్రంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని గాలికి వదలి దళితులపై దాడులు చేయడం దళిత మహిళలపై లైంగికదాడులు చేయటమే తమ ఎజెండాగాపెట్టుకుందన్నారు. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే మనమందరం వైస్సార్సీపీని గెలిపించి తిరిగి జగన్మోహన్ రెడ్డి ,ని 2029, ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తేదీన సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలకేంద్రంలో సింగనమల వైస్సార్సీపీ సమన్వయకర్త శైలజానాథ్ , ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ఎస్సీ ఎస్టి,సెల్ సమావేశం ఏర్పాటుచేయడమైందన్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు శ్రీ టి జె ఆర్ సుధాకర్ బాబు ,వర్కింగ్‌ప్రెసిడెంట్‌శ్రీకొమ్మూరికనకరావు వస్తున్నారన్నారు కావున ఈసమావేశానికినార్పల మండలం నుంచి ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, దళిత నాయ కులు కార్యకర్తలుభారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పూజారి నల్లప్ప, వేదాంతం మోహన్, రామయ్య, సూరి, కుళ్లాయి స్వామి,రామకృష్ణ,వెంకట రాముడు, ఆంజనేయులు కాటమయ్య,శ్రీనివాసులు,బాలచంద్ర, రామాంజనేయులు, జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అపరాధ వడ్డీ మాఫీ... సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం రూరల్ మార్చి 26 మేజర్ న్యూస్ :** ప్రాథమిక సహకార పరపతి సంఘంలో ఎల్, టి దీర్ఘకాలిక పంట రుణాలకు అపరాధ వడ్డీ తొలగించి, తక్కువ వడ్డీ చెల్లింపు చేసి పంట రుణాలు చెల్లించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు మేకల రామాంజనేయులు తెలిపారు. గురువారం ధర్మవరం మండలం గొట్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 30 ఏళ్ల క్రితం తీసుకున్న దీర్ఘకాలిక రుణాల (ఎల్‌టి )పై ప్రభుత్వం అపరాధ వడ్డీ మాఫీ ప్రకటించడం హర్షనీయ మన్నారు. పీనల్ ఇంట్రెస్ట్ (అపరాధ వడ్డీ) తొలగించి, కేవలం అసలు మరియు అతి తక్కువ వడ్డీతో రుణం



చెల్లించే అవకాశం కల్పించారన్నారు. గొట్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘంలో దీర్ఘకాలిక పంట రుణాలు 159 మందికి సంబంధించి సుమారు రూ.2.75 కోట్ల రుణాలు అందించారన్నారు. ప్రస్తుతం ఆ రుణాలు అసలు, వడ్డీ, అపరాధ వడ్డీతో కలిపి దాదాపు 8 కోట్లు రైతులు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అపరాధ వడ్డీ మాఫీను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జూన్ 25 వరకు ఈ సువర్ణ అవకాశం కల్పించినట్లు వివరించారు. దీర్ఘకాలిక పంట రుణాలు పొందిన రీతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాకట్టు పెట్టిన భూములు విడిపించుకోవాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందించే అపరాధ వడ్డీ మాఫీ పొందాలంటే పొలం వన్-బి,ఆధార్ కార్డు నకలు,భూమి పట్టాదారు పాసుబుక్ తనాకా బాండ్ పేపర్లు తీసుకురావాలన్నారు. అదేవిధంగా స్వల్పకాలిక పంట రుణాలు మార్చి 30వ తేదీ లోపు నవీకరణ చేసుకుంటే వడ్డీ మాఫీ వర్తిస్తుందన్నారు. అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందన్నారు. పంట రుణాలు పొందిన ప్రతి రైతు వీటిని సద్వినియోగంచేసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పురుషోత్తం, సీఈఓ నారాయణ స్వామి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టౌవ్‌లు పంపిణీ

**హిందూపురం మార్చి 26 మనం న్యూస్ :** ప్రస్తుత యుద్ధ వాతావరణంలో ఏర్పడిన గ్యాస్ కొరతను అధికమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇండెక్స్ స్టవ్ లను ప్రజలు అలవాటు చేసుకోవాలని అందుకు ఇండెక్స్ స్టవ్ ల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇండెక్స్ స్టవ్ మేళా కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్యాస్ కొరత మెల్ల మెల్లగా ఇబ్బందిగా మారుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఇండెక్స్ స్టవ్ ల వాడుకలోకి తీసుకురావాలని అందుకు ప్రజలు అవసరాలకు అనుగుణంగా అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. గతంలో వంట చెరుకుతో అవసరాలు తీరేవని క్రమం క్రమంగా గ్యాస్ వాడకంతో ప్రజలకు గ్యాస్ వాడకం బాగా అలవాటైపోయిందని



ఇలాంటి నేపథ్యంలోనే భవిష్యత్తులో గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకే ప్రత్యామ్నాయంగా ఇండెక్స్ స్టవ్ లను వాడడానికి ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. అనంతరం కొంతమందికి ఇండెక్స్ స్టవ్ లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మోయినుద్దీన్, సి ఎస్ డి టి హారతి, మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ , గోపాల్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులపాలిట కొంగుబంగారం కల్లూరు శ్రీ ఉలకల్లేశ్వర స్వామి

**– నేడు 19వ వార్షికోత్సవ వేడుకలు**
**రాత్రివేళల్లో ముత్యాల పల్లకి ఉత్సవం**





**హిందూపురం (మనంన్యూస్) మార్చి 26:** లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో వెలిసిన శ్రీ ఉలకలేశ్వర స్వామి దేవాలయంభక్తుల పాలిట కొంగు బంగారంగా విరిజిల్లుతుంది. ఈ సందర్భంగా కురబలు ఆరాధ దైవంగా భావించే కల్లూరులో వెలిసిన శ్రీ ఉలకలేశ్వర స్వామి భక్తులుకోరిన కోర్కెలు తీర్చే దైవంగా భావిస్తారు. హిందూపురం లేపాక్షి, పరిగి, చిలమత్తూరు, పెనుకొండ తదితర ప్రాంతాలకు చెందిన కురుబ కులస్తుల ఉలకలేశ్వర స్వామి దేవాలయం కల్లూరులో ఉండడం విశేషం.ఎంతో చారిత్రక చరిత్ర గల ఉలకలేశ్వర స్వామి దేవాలయం గతంలో అతి చిన్నపాటిగ ఉండేది.రాతి బొమ్మల కొలువై ఉండేవి రాతి బొమ్మలనే ఉలకలేశ్వర స్వామిగా పూజిస్తుండేవారు. అయితే గత 20 సంవత్సరాల క్రితం కల్లూరు గ్రామానికి చెందిన స్వర్గీయ కురుబ నారాయణప్ప కుమారుడు అశ్వర్తప్ప కుటుంబ సభ్యులు ముందుకొచ్చి నూతనంగా దేవాలయం నిర్మించాలని సంకల్పించారు. దాతల సహకారంతోపాటు ప్రధానంగా అశ్వర్థప్ప ఎంతో దృఢ సంకల్పంతోలక్షలాది రూపాయల వ్యయంతోపురాణతమైన దేవాలయాన్ని తిరిగి నూతనంగా చూడముచ్చటగా దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయంలోశివపార్వతుల మూల విరాట్ విగ్రహాలుప్రతిష్టించి ఆలయాన్ని జీర్ణోదరణ గావించారు.అప్పటినుండి ఇప్పటివరకు నిత్య పూజలతో పాటు హిందూ సాంప్రదాయ పండుగలలోప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.ఇదేవిధంగా ప్రతి ఏడాది శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగానే నేడు 19వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీరామ నవమి పర్వదినా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.రాత్రి వేళలో గ్రామస్తులు.ఆశేష భక్త జన సందోహం నడుమ మేళ తాళాలతో శివ పార్వతుల ముత్యాల పల్లకి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.స్వర్గీయ కురుబ నారాయణప్ప కుమారుడు అశ్వత్తప్ప ఉలకలేశ్వర స్వామి ప్రియ భక్తుడు స్వామివారిపై ఆయనకు ఉన్న భక్తి శ్రద్ధలతో ఆయన సొంత నిధులతో ఆలయ వార్షికోత్సవ వేడుకలు.ముత్యాల పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్నారు గ్రామస్తులు వివిధ ప్రాంతాల భక్తాదులు ఎంతో ఉత్సాహంతో స్వామి వారిని ముత్యాల పల్లకిలో ఊరేగించి తమ భక్తిని చాటుకుంటారు.

# నా భర్త ఆచూకీ తెలపండి





**గోరంట్ల మార్చి 26 మనం న్యూస్ :** నా భర్త తప్పిపోయాడు. మీ మీడియా ద్వారా తెలియజేసి ..ఎక్కడైనా కనబడితే తెలపండని భార్య దీన స్థితిలో కన్నీరు మున్నీరు అయిన సంఘటన గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య పల్లి క్రాసులో చోటుచేసుకుంది. తప్పిపోయిన వ్యక్తి భార్య జయమ్మ తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలం మందలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటరాముడు కుమారుడు వంట మాస్టర్ బోయ శ్రీనివాసులు భార్య జయమ్మ గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్య గారి పల్లి క్రాసులో హోటల్లో పనిచేసుకుంటూ జీవనం గడుపు తున్నామని, నా భర్త బోయ శ్రీనివాసులు గత 15వ తేదీ తన తండ్రి లేట్ వెంకట్రాముడు స్వగ్రామమైన మదనపల్లి సమీపంలో ఉన్న మునిమడుగు గ్రామానికి వెళ్లాడని,వారం రోజులు అక్కడే ఉండి, ఉగాది పండుగ రోజు తన తండ్రి సమాధి వద్ద కొత్త బట్టలు ఉంచి పూజలు చేసుకుని గోరంట్లకు 21వ తేదీ శనివారం మునిమడుగులో మదనపల్లి బస్సు ఎక్కాడని అక్కడున్న తన బంధువులు ఫోన్ ద్వారా నాకు తెలిపారని, 21 నుండి నా భర్త ఈరోజు వస్తాడు.. రేపు వస్తాడు ఎంత ఎదురు చూసినా రాలేదని, నా భర్త ఆరోగ్యం కూడా సరిగా లేదని, గత ఆరు నెలల క్రితం పెరాలసిస్ వ్యాధి వచ్చి ఎడమ కాలు, ఎడమ చేయి సరిగా పనిచేయదని, మాటలు కూడా తత్తర బిత్తరగా (నెత్తినెత్తిగా ) మాట్లాడుతాడని, ఇలా ఉన్నావు ఎందుకు పోతావు లే అన్న కూడా... తండ్రి మీద ఉన్న అభిమానంతో ఆరోగ్యం సరిగా లేకున్నా కూడా బట్టలు పెట్టుకోవాలని వెళ్లాడని, తీరా చూస్తే ఇలా జరిగిందని , నా భర్త వెళ్లేటప్పుడు గీతల గీతలు గల స్లాగు, మోకాళ్ల వరకు సిమెంట్ కలర్ గల నిక్కరు వేసుకున్నాడని , తెల్ల క్యాప్ వేసుకుని ఎర్ర బ్యాగు తీసుకున్నాడని, ఇద్దరూ హోటల్లో పని చేసుకుంటూ జీవించేవారమని, అతనికి పెరాలసిస్ రావడం వల్ల అతడు పని మానేసి నేనొక్కతే కష్టపడి అతి కష్టం మీద జీవనం కొనసాగిస్తున్నామని, నా భర్త నా ఎదుట ఉంటే ఎలాగైనా పోషించుకుంటానని నా భర్త తప్పిపోయిన విషయం తెలిపి, ఆచూకీ మీ మీడియా ద్వారా అయినా తెలపాలని మీడియా ప్రతినిధుల ఎదుట బోరున విలపించింది, నా భర్త ఎక్కడైనా కనపడితే ఆచూకీ తెలిసినవారు 8790576036 ఈ నెంబర్కు ఫోన్ చేసి పుణ్యం కట్టుకోండి అని తప్పిపోయిన బోయ శ్రీనివాసులు భార్య జయమ్మ కోరారు.

# నేడు అన్నదాన కార్యక్రమం

**కదిరి రూరల్ మార్చి 26 మనం న్యూస్ :** కదిరి నియోజకవర్గం కుమ్మరవాండ్లపలి పంచాయతీ లోని బాలప్ప గారి పల్లి కొత్రాసు నందు శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి మెంబర్ రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేయుచున్న భక్తాదులు ఈ అన్నాదాన కార్యక్రమం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి పర్వదినం శుభాకాంక్షలు: ఎమ్మెల్యే బాలకృష్ణ

**హిందూపురం మార్చి 26 మనంన్యూస్ :** అందరికీ ఆదర్శం సీతారాముల జీవితం నిత్యం వారి స్మరణం వారి దారిలో నడిచేందుకు కావాలందరూ సిద్ధంమనీ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పు డూ ఉండా లని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హిందూపురం నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి పర్వదినం శుభాకాంక్షలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వీర హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీకి ఆహ్వాన కరపత్రాల విడుదల




**గుత్తి , మార్చి 26:మనం న్యూస్:** గుంతకల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "వీర హనుమాన్ విజయయాత్ర" భారీ బైక్ ర్యాలీకి సంబంధించిన ఆహ్వాన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం శ్రీ కనక పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద నిర్వహించగా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపాల్ జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఏప్రిల్ 2, 2026 గురువారం ఉదయం 8 గంటలకు వీరపగుడి సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభమై కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు భారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. హిందూ సమాజం ఐక్యంగా నిలవాలని, పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు మాణిక్ చంద్ర్ కార్వా, పట్టణ కార్యదర్శి కరణం రఘురాం, సహ కార్యదర్శి చిక్కు జనన్, బజరంగ్ దళ్ రాష్ట్ర కో-కన్వీనర్ కశాబ్ రవి, నగర సమన్వయకర్త హోటల్ మహేష్, మాతృశక్తి జిల్లా సమన్వయకర్త పద్మ, గుంతకల్లు ప్రఖండ సమన్వయకర్త మధుమతి, నాయకులు అఖిల్ నాయుడు, విశ్వనాథ్, గుర్రం సూర్యనారాయణ, ఎం. రామాంజనేయులు, జనార్ధన్ నాయుడు, కసాపురం రంగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ కార్యకర్తలు, బీజేపీ యువ నాయకులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు కూడా పాల్గొని ర్యాలీ విజయవంతానికి సహకరించాలని హిందూ సమాజానికి విజ్ఞప్తి చేశారు.

# గుంతకల్‌లో ఎన్ఆర్ఐ కళాశాలపై పీడీఎస్‌యూ ధర్నా




**గుత్తి , మార్చి 26 మనంన్యూస్ :** గుంతకల్ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఎన్.ఆర్.ఐ కళాశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ, 2026--27 విద్యా సంవత్సరానికి ముందుగానే కళాశాల యాజమాన్యం గ్రామీణ ప్రాంతాల్లో పాంప్లెట్లు పంచుతూ అడ్మిషన్లు సేకరిస్తోందని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నప్పటికీ అనంతపురం జిల్లా ఆర్.ఐ.ఓ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. వెంటనే సంబంధిత కళాశాలపై విచారణ జరిపి, లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సాయి, ప్రభాస్, అరవింద్, మనోజ్, ప్రదీప్, రహ్మాన్, హర్ష పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు సర్వం సిద్ధం



**హిందూపురం మార్చి 26 మనంన్యూస్:** రామనామ స్మరణతో హిందూపురం మున్సిపాలిటీలోని మోతుకపల్లి గ్రామం, శ్రీ ఆంజనేయ స్వామి, సితా రాముల ఆలయాలు ముస్తాబౌతున్నాయి.లోకకళ్యాణం కోసం జరిగిన సీతారాముల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని, మోతుకపల్లిలో, సూగూరు శ్రీ ఆంజనేయస్వామి, మేళాపురం ఆంజనేయస్వామి ,సడ్లపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలు శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఏటా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకలు ఈసారి మరింత ప్రత్యేకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ముస్తాబైన వీధులు.. ఆధ్యాత్మిక పరిమళాలు ఈ నేపథ్యంలో శ్రీరామాలయాలు విద్యుత్ దీపాల కాంతులతో ధగధగలాడుతున్నాయి.గ్రామ పురవీధులన్నీ పచ్చని తోరణాలు, రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి నూతన తేరు ట్రయల్

**తేరుకు అడ్డంగా ఉన్నా అక్రమ కట్టడాలు తొలగింపు**



**అమడగూరు, మార్చి 26 మనం న్యూస్:** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారు బ్రహ్మోత్సవాలలో త్వరలో త్వరలో ప్రారంభం కానుండడంతో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి నూతనంగా నిర్మించిన తేరు (రథం) ట్రయల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన తేరు నిర్మాణం పూర్తయ్యిన అనంతరం భక్తులు ట్రయల్ రన్ నిర్వహించి, తేరు సాఫీగా నడుస్తుందో లేదో పరిశీలించారు.తేరుకు అడ్డుగా ఉన్న అక్రమంగా నిర్మించిన భవనాలను గ్రామ ప్రజలు పోలీసుల ఆధ్వర్యంలో తొలగించారు.ఈ తేరు రాబోయే ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారన్నారు.కావునా అమ్మవారు బ్రహ్మోత్సవాలు అందరూ సకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.